**ITER ఫెసిలిటీకి ప్రధాన మంత్రి మోదీ మరియు ఫ్రాన్స్ అధ్యక్షుడు  సంయుక్త పర్యటన (ఫిబ్రవరి 12, 2025)**

ఫిబ్రవరి 12, 2025

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు శ్రీ ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఇరువురూ కలిసి కాడరాచేలో అంతర్జాతీయ థర్మోన్యూక్లియర్ ప్రయోగాత్మక రియాక్టర్ [ITER] ను సందర్శించారు. ఇరుదేశాల నాయకులను ITER డైరెక్టర్ జనరల్ స్వాగతించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫ్యూజన్ ఎనర్జీ ప్రాజెక్టులలో ఒకటైన ITER ని దేశాధినేత లేదా ప్రభుత్వాధినేత సందర్శించడం ఇదే మొదటిసారి.

2. పర్యటన సమయంలో, కాలుతున్న ప్లాస్మాను సృష్టించడం, నిలవరించడం మరియు నియంత్రించడం ద్వారా 500 MW ఫ్యూజన్ పవర్ ఉత్పత్తి చేసే ప్రపంచంలోని అతిపెద్ద టోకామాక్ అసెంబ్లీ సహా ITER పురోగతిని నాయకులు ప్రశంసించారు. ప్రాజెక్టుపై పనిచేస్తున్న ITER ఇంజనీర్లు, శాస్త్రవేత్తల అంకితభావాన్ని నేతలు ప్రశంసించారు.

3. గత రెండు దశాబ్దాలుగా ప్రాజెక్ట్‌కు సహకరిస్తున్న ఏడుగురు ITER సభ్యులలో భారతదేశం కూడా ఉంది. దాదాపు 200 మంది భారతీయ శాస్త్రవేత్తలు మరియు సహచరులు, అలాగే ఎల్ అండ్ టి, ఐనాక్స్ ఇండియా, టిసిఎస్, టిసిఇ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి ప్రముఖ పరిశ్రమలకు చెందినవారు ITER ప్రాజెక్టులో నిమగ్నమై ఉన్నారు.

మార్సెయిల్స్

ఫిబ్రవరి 12, 2025